# నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA

గురువారం THURSDAY 28.11.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 173 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి

సూర్యోదయం: 6-28, సూర్యాస్తమయం: 5-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి పూర్తి. నక్షత్రం: చిత్త ఉదయం 7-35 వరకు, తదుపరి స్వాతి. వర్జ్యం: పగలు 1-50 నుంచి పగలు 3-37 వరకు. రాహుకాలం: పగలు 1-27 నుంచి పగలు 2-51 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-12 నుంచి ఉదయం 10-57 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-40 నుంచి పగలు 3-24 వరకు. అమృతకాలం: రాత్రి 12-30 నుంచి రాత్రి 2-17 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


ప్రపంచ పారా తైక్వాండో టోర్నీలో **తెలంగాణకు స్వర్ణం**

సత్తా చాటిన వరంగల్ యువకుడు గౌతమ్ › 12





**రిజర్వేషన్ల కోసం మతం మారడం రాజ్యాంగాన్ని మోసగించడమే**

ఇది రిజర్వేషన్ల లక్ష్యాన్ని ఓడించడమే అవుతుంది

సుప్రీంకోర్టు కీలక తీర్పు › 10



ప్రజల ఆందోళనకు తలొగ్గి నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించడంతో రోడ్లపైకి వచ్చి సంబురాలు చేసుకుంటున్న గ్రామస్థులు

# సర్కారుపై గెలిచిన దిలావర్‌పూర్ రైతు

ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు రద్దు

పరిశ్రమను వ్యతిరేకించిన నాలుగు గ్రామాలు

ఏడాది పోరాటం.. ఎట్టకేలకు విజయవంతం

పరిశ్రమను నిలిపివేస్తున్నట్టు కలెక్టర్ ప్రకటన

గ్రామాల ప్రతినిధులతో చర్చలు సఫలం..

**ఇథనాల్ ఫ్యాక్టరీతో మాకు సంబంధం లేదు**

**కాంగ్రెస్ ఆరోపణలు అవాస్తవం: తలసాని శ్రీనివాస్‌యాదవ్**

మంచిర్యాల, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): పోలీసులు నిర్బంధం విధించినా.. నిరసన తెలుపుతున్నారని కేసులు పెట్టి వేధించినా.. అర్ధరాత్రి ఇండ్లలోకి చొరబడి అరెస్టులు చేసినా.. రైతులు, ప్రజలు వెనక్కి తగ్గలేదు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కదం తొక్కారు. రెండు రోజులపాటు ఉద్రిక్తంగా సాగిన పోరాటంలో చివరకు ప్రజలే గెలిచారు. ప్రజా ఉద్యమానికి దిగివచ్చిన ప్రభుత్వం.. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. 'ఇథనాల్ ఫ్యాక్టరీ పెడితే వ్యవసాయాన్ని నమ్ముకున్న మేము బతుకుడు కష్టమైతది.. పరిశ్రమ చుట్టూ ఉన్న భూముల్లో ఏడాదికి మూడు పంటలు వేసేటోళ్లం.. ఒక్క › 7వ పేజీలో

# పిల్లలతో చెలగాటమా?

## ప్రాణాలు పోతే గానీ స్పందించరా?

వారంలో 3 సార్లు భోజనం వికటిస్తుందా?

తనిఖీలు చేయాల్సిన అధికారులు నిద్రపోతున్నారా?


పాలకులు, అధికారుల్లో నిర్లక్ష్యం తాండవిస్తున్నది

మీ పిల్లలకు కూడా ఇలాగే జరిగితే ఊరుకుంటరా?

మాగనూరు ఘటనపై నివేదికకు వారం కావాలా?

నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేస్తే అన్నీ వస్తయ్

హాస్టల్ పిల్లల అస్వస్థతపై నిప్పులు చెరిగిన హైకోర్టు



**స్కూళ్లలో మీరు పెట్టే ఆహారం తిన్న పిల్లలు వాంతులు, విరేచనాలు చేసుకుని దవాఖానల పాలవుతుంటే ఎలా? వారంలో మూడుసార్లు ఇలా జరిగిందంటే ఏమనుకోవాలి? అధికారులు మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తున్నది. వివరాలు ఇవ్వడానికి వారం రోజులు ఎందుకు? అధికారుల వద్ద సెల్‌ఫోన్లు లేవా? ఏ యుగంలో ఉన్నాం మనం. పాలకులు, అధికారుల పిల్లలకు ఇలాగే జరిగితే ఊరుకుంటారా? - హైకోర్టు**

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు అధ్వాన్నంగా ఉన్నదని హైకోర్టు నిప్పులు చెరిగింది. ప్రభుత్వం పెట్టే ఆహారం తిన్న అమాయక విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతుంటే పాలకులు, అధికారుల్లో కదలిక లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థుల ప్రాణాలు పోతేగానీ రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక రాదా? అని నిగ్గదీసింది. 'స్కూళ్లలో ప్రభుత్వం పెట్టే ఆహారం తిన్న అమాయక విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతుంటే పాలకులు, అధికారుల్లో కదలిక ఎందుకు రావడం లేదు. పేదింటి పిల్లలు అన్నం దొరికితే చదువుకోవచ్చునని బడులకు వస్తారని తెలుసుకదా.. ఎవరికీ చెప్పుకోలేని ఆ పిల్లలు మీరు పెట్టే ఆహారం తిని వాంతులు, విరేచనాలు చేసుకుని దవాఖానల పాలవుతుంటే ఎలా? పిల్లల ప్రాణాలు పోతేగానీ రాష్ట్ర ప్రభుత్వంలో › 2వ పేజీలో



**మేం కుర్‌కురేలు తిన్నమని** మీరు ఎట్ల చెప్పిండ్రు!

కాంగ్రెస్ ఎమ్మెల్యేను నిలదీసిన విద్యార్థినులు › 2

విద్యార్థులపై సర్కారు 'విష' ప్రచారం

**చిరుతిళ్ల వల్లే దారుణాలని నిందలు** › 2



మదనాపురం ఎస్సీ గురుకులంలో..

**ఏడో తరగతి విద్యార్థి ఆత్మహత్య** › 3

కస్తూర్బా స్కూల్లో పూరీలు చేసిన విద్యార్థిని

**వేడినూనె మీదపడి గాయాలు** › 2

**బీఆర్‌ఎస్ గురుకుల బాట** › 3



ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో కమిటీ

గురుకులాలు, కేజీబీవీ స్కూళ్ల పరిశీలన

30 నుంచి వచ్చే నెల 7 వరకు పర్యటన

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

# రాష్ట్రమంతటా హైడ్రా?

• రెండు నెలల్లో మళ్లీ వస్తా..



బుధవారం గ్రేటర్ పరిధిలోని ఓ చెరువు వద్ద ఆక్రమణలపై స్థానికులతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్‌లో బఫర్, ఎఫ్‌టీఎల్ లెక్క తేల్చేదాకా...

## చెరువులన్నిటిపై పర్యవేక్షణ అధికారం మాదే

**సర్కారుకు తేల్చి చెప్పిన హైకోర్టు**

గ్రేటర్‌లో హద్దుల నిర్ధారణకు నెలరోజుల గడువు

డిసెంబర్ 30లోగా స్టేటస్ రిపోర్టు ఇవ్వాలి: హైకోర్టు

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 27(నమస్తే తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చెరువుల పర్యవేక్షణ బాధ్యత తమదేనని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. హెచ్‌ఎండీఏ పరిధిలో చెరువులకు హద్దుల నిర్ధారణపై బుధవారం జరిగిన విచారణలో కీలక వ్యాఖ్యలు చేసింది. హెచ్‌ఎండీఏ పరిధిలోని చెరువులన్నింటి ఎఫ్‌టీఎల్‌ను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేయాలని ఆదేశించింది. డిసెంబర్ 30లోగా చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ల గుర్తింపుపై స్టేటస్ రిపోర్టు ఇవ్వాలని ఉత్తర్వులు జారీచేసింది. హెచ్‌ఎండీఏ పరిధిలోని రామమ్మకుంటలో ఎఫ్‌టీఎల్ పరిధిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ › 5వ పేజీలో

సంగారెడ్డిలో కూల్చివేతలు



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇంద్రేశంలో కొనసాగుతున్న నిర్మాణాల కూల్చివేతలు

### జిల్లాల్లోనూ బుల్డోజర్!

- **ఆగస్టు 28** మహబూబ్‌నగర్‌లోని ఆదర్శనగర్‌లో అర్ధరాత్రి 75 ఇండ్లను అధికారులు నేలమట్టం చేశారు. ఇవన్నీ దివ్యాంగులవే.
- **సెప్టెంబర్ 5** పెద్దపల్లి జిల్లా రామగుండంలో మూడు ఫంక్షన్‌హాళ్లకు నోటీసులు. అందులో బీఆర్‌ఎస్ నేత, కార్పొరేటర్ పెంట రాజేశ్‌కు చెందిన సిరి ఫంక్షన్‌హాల్‌ను కూల్చివేసిన అధికారులు.
- **సెప్టెంబర్ 27** ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఇండ్ల కొలతలు వేస్తున్న రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. తీవ్రనిరసనతో అధికారుల బృందం వెనుదిరిగింది.
- **అక్టోబర్ 5** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలోని మార్కెట్ యార్డుకు ఆనుకుని ఉన్న రెండు ఇండ్లను అధికారులు కూల్చివేశారు.
- **సెప్టెంబర్ 20** మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం మాజీ నేత ఇల్లు కూల్చివేత.
- **సెప్టెంబర్ 25** సూర్యాపేటలోని సద్దుల చెరువు ఎఫ్‌టీఎల్ లోని ఇండ్ల సర్వే కోసం వచ్చిన అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. పెద్ద ఎత్తున ఆందోళన చేశారు.
- **నవంబర్ 4** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని అధికారులు బుల్డోజర్లతో కూల్చివేశారు.



## ఇక జిల్లాల్లోనూ 'మిషన్ కూల్చివేత'!

**తొలుత మున్సిపాలిటీల్లో ఏర్పాటుకు సర్కారు కసరత్తు**

**ఆ తర్వాత అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకూ విస్తరణ**

**ఇప్పటికే పలు జిల్లాల్లో ప్రారంభమైన కూల్చివేతలు**

**పేద, మధ్యతరగతి ప్రజలపై ప్రభుత్వం మరో పిడుగు**

**ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ అంటూ ఇప్పటికే హడావుడి**

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పేద, మధ్య తరగతి గుండెల్లో అలజడి రేకెత్తించిన హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ).. జిల్లాలకూ విస్తరించనున్నదా? నగర బస్తీలపైకి దండెత్తిన బుల్డోజర్లు.. ఇక గ్రామీణ తెలంగాణలోని పేదల ఇండ్లపై పడనున్నాయా? రాష్ట్రమంతటా హైడ్రా వంటి వ్యవస్థల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నదా? ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తే అవుననే సమాధానమే వస్తున్నది. హైడ్రాను రాష్ట్రమంతా విస్తరించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అన్ని జిల్లాల్లో హైడ్రా తరహా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఈ ఏడాది సెప్టెంబర్ 3న సీఎం రేవంత్‌రెడ్డి మహబూబాబాద్ పర్యటనలో సూచించారు. పలువురు మంత్రులు సైతం జిల్లాలకు హైడ్రాను విస్తరిస్తామని ప్రకటనలు చేస్తూ వచ్చారు. మరికొందరు ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు కూడా తమ ప్రాంతంలోనూ హైడ్రా తరహా వ్యవస్థ కావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో.. హైదరాబాద్‌లో హైడ్రా ఏర్పాటుతో తమకు కలిగిన 'ప్రయోజనాలను' విశ్లేషించుకున్న ప్రభుత్వ పెద్దలు.. జిల్లాల్లోనూ హైడ్రా › 5వ పేజీలో

## రైతు మెడపై ఫోర్త్ సిటీ

పోలీసు బలగాలతో రోడ్డు నిర్మాణ సర్వే పూర్తి

తమ భూములివ్వబోమంటున్న అన్నదాతలు

బాధిత రైతులకు నోటీసులిచ్చేందుకు రంగం సిద్ధం

భూమి ఎంత పోతుందో? ధర ఎంతిస్తరోనని బుగులు

సర్కారు బలవంతంపై మండిపడుతున్న రైతులు

450 ఎకరాల్లో 2 వేల మంది రైతుల భూముల సర్వే

ఓవైపు తమ భూములు ఇవ్వబోమంటూ రైతులు ఆర్తనాదాలు పెడుతుంటే.. ప్రభుత్వం మాత్రం నిర్దయగా వ్యవహరిస్తున్నది. లగచర్ల పరిధిలో ఫార్మా కంపెనీల కోసం భూసేకరణ ప్రక్రియపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా ప్రభుత్వానికి గుణపాఠం రావడం లేదు. ఫోర్త్ సిటీ రోడ్డు కోసం కందుకూరు మండలంలో పెద్ద ఎత్తున భూసేకరణకు ప్రభుత్వం తెరలేపింది. భూమిని నమ్ముకున్న బతుకులు తమవని.. ఆ భూమినే లాక్కుంటే బతకడమే భారంగా మారుతుందంటున్న రైతులపై కాంగ్రెస్ సర్కార్ కక్షగట్టింది. పోలీసు బలగాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి.. అనేక నిర్బంధాల మధ్య సర్వే ప్రక్రియను పూర్తి చేసింది. తమను సంప్రదించకుండా, భూమి ఎంత పోతుందో? ఎంత ధర చెల్లిస్తుందో చెప్పకుండా ప్రభుత్వం ఏకపక్షంగా సర్వే చేయడమేమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. › 6

షిండే ఖేల్ ఖతం

**మహా సీఎంగా ఫడ్నవీస్!**

డిప్యూటీ సీఎంగా ఏక్‌నాథ్ › 10






# సియోల్ కల కూలినట్టే!

**మూసీ ప్రక్షాళనకు సై.. సుందరీకరణకు నై**

**నది వెంట ఆకాశహర్మ్యాలకు అవకాశం లేనట్టే**

**2012 బిల్డింగ్ రూల్స్ ప్రకారం బఫర్, ఎఫ్టీఎల్ జోన్లలో నిర్మాణాలకు వీల్లేదని స్పష్టం చేసిన హైకోర్టు**



'దక్షిణ కొరియా రాజధాని సియోల్ నగరంలో చాంగ్ కై చున్ ఉప నది ప్రవహిస్తున్నట్టుగా మన హైదరాబాద్ నగరం మధ్య నుంచి మూసీ నది ప్రవహిస్తున్నది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి మమ్మల్ని సియోల్ టూర్‌కు పంపారు. చాంగ్ కై చున్ చుట్టుపక్కల ఎన్నో ఆకాశహర్మ్యాలు, వాటిలో పలు రెస్టారెంట్లు వచ్చినయి. అవన్నీ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో వచ్చిన ప్రాజెక్టులు. హైదరాబాద్‌లో మూసీ పరిసర ప్రాంతాలను కూడా అలా తయారు చేస్తే ప్రపంచంలోనే గుర్తింపు వస్తుంది.'

దక్షిణ కొరియాలో పర్యటన సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మరికొందరు రాష్ట్ర మంత్రులు సియోల్‌లో చాంగ్ కై చున్ ఉప నది పక్కన నిలబడి మూసీ సుందరీకరణపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ప్రణాళికను వెల్లడించిన తీరిది. › 5



## మూసీలో పెద్దఎత్తున కూల్చివేతలు ఉండవు

**రాష్ట్ర ప్రభుత్వం మాకు అట్లాగే చెప్పింది**

**అవసరం మేరకే ఇండ్లు తొలగిస్తానన్నది**

**వారికి ఇండ్ల నిర్మాణం, ప్యాకేజీ ఇస్తానన్నది**

**ఎంపీ సురేశ్‌రెడ్డి ప్రశ్నకు కేంద్రం జవాబు** › 5

## కరెంటోళ్ల కాసుల దందా



విద్యుత్తు శాఖలో పైసల్లేనిదే పనికాదు

లంచాల మత్తులో ఇంజినీర్లు, ఏసీబీ వరుస దాడులు

ఇప్పటికే 10 మందికిపైగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

లక్షల్లో జీతాలున్నా లక్షణంగా ముడుపులు!

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు శాఖలో అవినీతి తారాస్థాయికి చేరింది. ముఖ్యంగా డిస్కంల పరిధిలో చేయి తడపనిదే పనికావడం లేదు. కాసుల దందాకు మరిగిన ఇంజినీర్లు, సిబ్బంది వినియోగదారులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. విసుగు చెందిన వినియోగదారులు అవినీతి నిరోధక శాఖ › 6వ పేజీలో